నాంపల్లి క్రిమినల్ కోర్టు ప్రాపర్టీ రికవరీ గదిలో అగ్నిప్రమాదం

పలు వుస్తువులు దగ్ధం

మంగళ్‌హాట్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : నాంపల్లి క్రిమినల్ కోర్టులోని మూడో అంతస్తులో ఉన్న ప్రాపర్టీ రికవరీ గదిలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో పోలీస్‌స్టేషన్‌లో రికవరీ చేసిన పలు వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. నాంపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాంపల్లి క్రిమినల్ కోర్టులోని మూడో అంతస్తులో వివిధ పోలీస్‌స్టేషన్ల నుంచి రికవరీ చేసిన కత్తులు, తల్వార్లు, కట్టెలు, రాడ్లు భద్రపరిచే గదిలో ఆదివారం అర్ధరాత్రి 12 గంటలకు షార్ట్ సర్క్యూట్ జరిగింది. గదిలోనుంచి పొగలు రావడంతో అక్కడే విధుల్లో ఉన్న నైట్ డ్యూటీ కానిస్టేబుల్ విషయాన్ని నాంపల్లి పోలీసులకు సమాచారమిచ్చాడు. వెంటనే గౌలిగూడ అగ్నిమాపక శాఖ నుంచి రెండు ఫైరింజన్లు వచ్చి మంటలను అదుపులోకి తెచ్చాయి. ఈ ఘటనతో పెద్దగా నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

ఫీజు బకాయిల విడుదల కోసం 14న సత్యాగ్రహ దీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

రాంనగర్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 14న సత్యాగ్రహ దీక్ష నిర్వహించనున్నట్లు రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో సోమవారం బీసీ సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ జీవో నెంబర్ 9లో స్పష్టత లేదని, ప్రభుత్వ జాప్యం వల్ల 14 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా ఉందన్నారు. పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కోసం ఎన్నో పోరాటాలు చేసినా ప్రభుత్వం స్పందించకపోవడతో సత్యాగ్రహం దీక్ష చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. సమావేశంలో బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాగ అరుణ్‌కుమార్, బీసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్, నాయకులు అనంతయ్య, సి.రాజేందర్, జిల్లపల్లి అంజి, మోదీరాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

KVB Karur Vysya Bank Smart way to bank

కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

NEO / RA డివిజన్, RAPB శాఖ, యూనిట్ నం.101, గ్రౌండ్‌ఫ్లోర్ ట్రెండ్‌సెట్ చాంబర్స్, ఇ.నం.8-2-269/10/101, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1) క్రింద జారీ చేయడమైనది.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు ప్రకటన స్వీకరణ తేది నుండి 60 (అరవై) రోజుల్లోగా **06.04.2026 నాటికి** ప్రకటనలో తెలిపిన మొత్తం **రూ.1,98,14,203/- (రూపాయలు ఒక కోటి తొంభై ఎనిమిది లక్షల పద్నాలుగు వేల రెండు వందల మూడు మాత్రమే) (రుణ ఖాతా నం.4911754000000503 & 4911926000000267 కు సంబంధించి)** తిరిగి చెల్లించమని రుణగ్రహీతలు **1. శ్రీ ఐతుల వెంకటేశ్ హనుమంత్ రావు తండ్రి శ్రీ ఐతుల వెంకటేశ్ & 2. శ్రీమతి ఐతుల వినోద భర్త ఐతుల వెంకటేశ్ హనుమంత్ రావు,** ఇరువురి నివాసం: ఇ.నం.1-5-110/113 (పాత నం.5-113), ఫ్లాట్ నం.113, మంగాపురం కాలనీ, అల్వాల్ గ్రామం & మండలం, హైదరాబాద్ - 500010, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం **మరియు:** ఇ.నం.30-317, పాండు బస్తీ, నూరారం, కుత్బుల్లాపూర్, హైదరాబాద్ - 500055, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం లను కోరుతూ **09.04.2026** తేది గల డిమాండ్ ప్రకటనను జారీ చేశారు. మరియు అది స్థానిక వార్తా పత్రికలు, ఆంగ్లంలో **"న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్"** & తెలుగులో **"ఆంధ్రజ్యోతి"**లో **16.04.2026**న ప్రచురింపబడినవి.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో పై రుణగ్రహీతలు/హామీదారులు విఫలమైనందున, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8తో చదువబడే సెక్షన్ 13, సబ్ సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ ఇందులో వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **06.07.2026**న స్వాధీనం చేసుకున్నారని ఇందుమూలంగా పై రుణగ్రహీతలకు/హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

సదరు ఆస్తులతో ఎటువంటి వ్యవహారాలు జరుపరాదని ముఖ్యంగా పై రుణగ్రహీతలు/హామీదారులను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది మరియు సదరు ఆస్తులతో జరిపే ఏ వ్యవహారాలైనా **01.07.2026 నాటికి రూ.2,01,86,775.51/- (రూపాయలు రెండు కోట్ల ఒక లక్ష ఎనభై ఆరు వేల ఏడు వందల డెబ్బై ఐదు మరియు పైసలు యాభై ఒకటి మాత్రమే)** మరియు **02.07.2026** నుండి వడ్డీతో పూర్తి బకాయిలు చెల్లించే వరకు **మెస్సర్స్ కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్**కు చెల్లించుటకు లోబడియుంటాయి. **(రుణ ఖాతా నం.4911754000000503 & 4911926000000267 కు సంబంధించి)**

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సమయం ఉన్నందున చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతలు కోరబడుతున్నారు.

షెడ్యూల్ - ఏ : (తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు): తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, (కొత్తగా ఏర్పడిన అల్వాల్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా) మల్కాజ్‌గిరి మండలం, జిహెచ్ఎంసి సర్కిల్ కింద మరియు హైదరాబాద్, అల్వాల్ గ్రామం యొక్క మంగాపురం కాలని, ఫాదర్ బాలయ్య నగర్, సర్వే నం.544లోని 262 చ.గజాలు లేదా 219 చ.మీటర్ల విస్తీర్ణ భూమి, ఫ్లాట్ నం.113 లోని ఇ.నం.1-5-110/113 (పాత నం.5-113), స్టిల్ట్ + 3 అంతస్తులు కలిగిన ఇంటి ఆస్తి యావత్తు మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ఫ్లాట్ నం.112లోని ఇల్లు, దక్షిణం: ఫ్లాట్ నం.లు 92 మరియు 93లోని ఇల్లు, తూర్పు: రోడ్డు, పశ్చిమం: ఫ్లాట్ నం.94లోని ఇల్లు.

ప్రదేశం: హైదరాబాద్ తేది:06.07.2026 — సం/- అధీకృత అధికారి, కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

KVB Karur Vysya Bank Smart way to bank

కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

NEO / RA డివిజన్, RAPB శాఖ, యూనిట్ నం.101, గ్రౌండ్‌ఫ్లోర్ ట్రెండ్‌సెట్ చాంబర్స్, ఇ.నం.8-2-269/10/101, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1) క్రింద జారీ చేయడమైనది.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు ప్రకటన స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా ప్రకటనలో తెలిపిన మొత్తం **రూ.4,36,06,191.60 (రూపాయలు నాలుగు కోట్ల ముప్పై ఆరు లక్షల ఆరు వేల నూట తొంభై ఒకటి మరియు పైసలు అరవై మాత్రమే) (రుణ ఖాతా నం.4911794000000209కు సంబంధించి)** తిరిగి చెల్లించమని రుణగ్రహీతలు 1) **M/s. హేమంత్ అగ్రో ప్రొడక్ట్స్,** భాగస్వామ్య సంస్థ, బిజినెస్: MIG 550, గ్రౌండ్ ఫ్లోర్, రోడ్ నం.1, కూకట్‌పల్లి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్-500072. తెలంగాణ రాష్ట్రం, ప్రాతినిధ్యం వహిస్తున్న దీని మేనేజింగ్ పార్టనర్ శ్రీ ఏపూరి ప్రసాద్, తండ్రి శ్రీ యోహాను ఏపూరి **మరియు:** ఫ్లాట్ నం.101, ఫ్లాట్ నం.30, వసుధ అపార్ట్‌మెంట్స్, భాగ్య నగర్ సొసైటీ రోడ్, సాయిబాబా టెంపుల్ దగ్గర, కూకట్‌పల్లి, హైదరాబాద్-500085. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా-500085, తెలంగాణ రాష్ట్రం. **మరియు** నివాసం : 8-2-684/1/6, బంజారా గ్రీన్ కాలనీ, మేనేజర్స్ ట్రైనింగ్ సెంటర్ సమీపాన, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. తెలంగాణ రాష్ట్రం 2) **శ్రీమతి తేరా శైలజా భర్త స్వర్గీయ శ్రీ గోవర్ధన్ రెడ్డి,** నివాసం : 8-2-684/1/6, బంజారా గ్రీన్ కాలనీ, మేనేజర్స్ ట్రైనింగ్ సెంటర్ సమీపాన, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ రాష్ట్రం. 3) **శ్రీ ఏపూరి ప్రసాద్ తండ్రి శ్రీ యోహాను ఏపూరి,** నివాసం: 3-10/ఎ, వరాహపురం, గుంటూరు - 522261, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. **మరియు:** నివాసం : 8-2-684/1/6, బంజారా గ్రీన్ కాలనీ, మేనేజర్స్ ట్రైనింగ్ సెంటర్ సమీపాన,బంజారాహిల్స్,హైదరాబాద్-500034. తెలంగాణ రాష్ట్రం లను కోరుతూ **22.04.2026** తేది గల డిమాండ్ ప్రకటనను జారీ చేశారు. మరియు అది స్థానిక వార్తా పత్రికలు, ఆంగ్లంలో **"న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్"** & తెలుగులో **"ఆంధ్రజ్యోతి"**లో **28.04.2026**న ప్రచురింపబడినవి.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో పై రుణగ్రహీతలు/హామీదారులు విఫలమైనందున, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8తో చదువబడే సెక్షన్ 13, సబ్ సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ ఇందులో వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **06.07.2026**న స్వాధీనం చేసుకున్నారని ఇందుమూలంగా పై రుణగ్రహీతలకు/హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

సదరు ఆస్తులతో ఎటువంటి వ్యవహారాలు జరుపరాదని ముఖ్యంగా పై రుణగ్రహీతలు/హామీదారులను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది మరియు సదరు ఆస్తులతో జరిపే ఏ వ్యవహారాలైనా **01.07.2026 నాటికి రూ.4,45,07,806.60/- (రూపాయలు నాలుగు కోట్ల నలభై ఐదు లక్షల ఏడు వేల ఎనిమిది వందల ఆరు మరియు పైసలు అరవై మాత్రమే)** మరియు **02.07.2026** నుండి వడ్డీతో పూర్తి బకాయిలు చెల్లించే వరకు **మెస్సర్స్ కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్**కు చెల్లించుటకు లోబడియుంటాయి. **(రుణ ఖాతా నం.4911794000000209కు సంబంధించి)**

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సమయం ఉన్నందున చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతలు కోరబడుతున్నారు.

షెడ్యూల్ - ఏ : (తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు): తెలంగాణ రాష్ట్రం,హైదరాబాద్, రోడ్ నం.12, బంజారాహిల్స్ వద్ద గల సర్వే నం.129/39 లో 300 చ.గజాలు విస్తీర్ణం కలిగిన భూమిపై నిర్మించిన 1600 చ.అ.లు మొత్తం బిల్టప్ ఏరియాతో గ్రౌండ్+1 అంతస్తు కలిగిన, MCH No. 8-2-684/1/6 (PTI No. 1100849099) కలిగిన నివాసిత బంగాళా ఆస్తి యావత్తు. **సరిహద్దులు:** ఉత్తరం: స్వాన్ వాలీ అపార్ట్‌మెంట్, దక్షిణం: పొరుగువారి ఆస్తి, తూర్పు: రోడ్, పశ్చిమం: రోడ్.

ప్రదేశం: హైదరాబాద్ తేది:06.07.2026 — సం/- అధీకృత అధికారి, కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

पंजाब नैशनल बैंक punjab national bank ...the name you can BANK upon!

SAMB చెన్నై, 4వ అంతస్తు, పిఎన్‌బి టవర్స్, 46-49/ నం.46-49, రొయ్యపేట హై రోడ్, చెన్నై-14. ఫోన్: 28112261-90; ఇ-మెయిల్: zs8341@pnb.bank.in

ఆస్తి అమ్మకం కొరకు ఇ-వేలం బహిరంగ ప్రకటన

స్థిరాస్తుల అమ్మకం కొరకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) క్రింద సాధారణ ప్రజలకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ పేర్కు కలిగిన రుణగ్రహీత(లు) మరియు తనఖాదారు(లు) నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావలసిన బకాయి రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్లకు తనఖా పెట్టబడిన / చార్జ్ చేయబడిన, సెక్యూర్డ్ క్రెడిటార్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ అధీకృత అధికారి ద్వారా నిర్వాణాత్మక స్వాధీనం చేసుకోబడినట్టి దిగువ వివరించిన స్థిరాస్తులను ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా, అక్కడ ఏమున్నదో అది మరియు ఏది అక్కడ ఉంటే అదే ప్రాతిపదికన **24.07.2026**న విక్రయించబడతాయని ఇందుమూలంగా ముఖ్యంగా రుణగ్రహీత, తనఖాదారు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

రుణగ్రహీత/తనఖాదారులు/ప్రమోటర్ల పేరు మరియు చిరునామా: (1) మెస్సర్స్ ఘన్‌శ్యామ్‌దాస్ జమ్స్ & జువెల్స్, సి-1, మయూర్ కుశల్ కాంప్లెక్స్, చర్మాస్ ప్రక్కన, అబిడ్స్ రోడ్, హైదరాబాద్-500001. **(2)** శ్రీ **బాలకిషన్ అగర్వాల్,** సి-1, మయూర్ కుశల్ కాంప్లెక్స్, చర్మాస్ ప్రక్కన, అబిడ్స్ రోడ్, హైదరాబాద్-500001 **(3)** శ్రీ **వినయ్‌కుమార్,** సి-1, మయూర్ కుశల్ కాంప్లెక్స్, చర్మాస్ ప్రక్కన, అబిడ్స్ రోడ్, హైదరాబాద్-500001. **(4)** శ్రీమతి **శాంతాబాయి,** సి-1, మయూర్ కుశల్ కాంప్లెక్స్, చర్మాస్ ప్రక్కన, అబిడ్స్ రోడ్, హైదరాబాద్-500001 **(5)** శ్రీమతి **ప్రమీలాబాయి,** సి-1, మయూర్ కుశల్ కాంప్లెక్స్, చర్మాస్ ప్రక్కన, అబిడ్స్ రోడ్, హైదరాబాద్-500001. **(6)** శ్రీ **అజయ్‌కుమార్,** సి-1, మయూర్ కుశల్ కాంప్లెక్స్, చర్మాస్ ప్రక్కన, అబిడ్స్ రోడ్, హైదరాబాద్-500001. **(7)** శ్రీ **సంజయ్ అగర్వాల్,** సి-1, మయూర్ కుశల్ కాంప్లెక్స్, చర్మాస్ ప్రక్కన, అబిడ్స్ రోడ్, హైదరాబాద్-500001.

బకాయి మొత్తం: 31.03.2026 నాటికి రూ.197,77,60,470/- (రూపాయలు నూట తొంభై ఏడు కోట్ల, డెబ్బై ఏడు లక్షల అరవై వేల నాలుగు వందల డెబ్బై మాత్రమే). డిమాండ్ ప్రకటన U/S 13(2) జారీ చేయబడినది: 18.04.2012. **స్వాధీనతా ప్రకటన U/S 13(4) జారీ చేయబడినది:** 08.08.2012.

సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు: శ్రీ బాలకిషన్, తండ్రి (స్వర్గీయ) శ్రీ ఘన్‌శ్యామ్‌దాస్‌కు చెందిన హైదరాబాద్-500029, దోమలగూడ, గగన్‌మహల్ కాలనీ వద్ద గల 582 చ.గ.లు లేదా 500.92 చ.మీ.లలో కవర్ చేయబడిన మున్సిపల్ నం.1-2-593/17 గల రెండు అంతస్తుల భవనం ఆస్తి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** రోడ్, **దక్షిణం:** భవనం నం.1-2-593-/17 భాగం, **తూర్పు:** 30 అ వెడల్పు రోడ్, **పశ్చిమం:** ఫ్లాట్ నం.18.

రిజర్వు ధర : రూ. 7,98,00,000/- | బయానా: రూ. 79,80,000/- | బిడ్ పెంపుదల: రూ. 5,00,000/-

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణబారాల వివరాలు: లేవు

ఇ-వేలం తేది మరియు ఇ-వేలం సమయం: తేది: 24.07.2026 ఉ. 11.00 గం. - సా.04.00 గం.

బయానా జమ చేయుటకు ఆఖరి తేది: 23.07.2026న లేదా అలోగా సా.5.00 గం. వరకు | అధీకృత అధికారి ముందస్తు అనుమతితో ఆస్తి తనిఖీ: 17.07.2026

సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ వి.ఎన్.ఎస్. చంద్రశేఖర్ ఆచార్లా, ఛీఫ్ మేనేజర్ / అధీకృత అధికారి, మొబైల్ నం.8328235168

నియమనిబంధనలు: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లో నిర్దేశించిన నియమ నిబంధనలకు అనుగుణంగా అమ్మకం ఉంటుంది మరియు తదుపరి నిబంధనలు దిగువ విధంగా ఉన్నవి. (1) ఆస్తులు ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా, అక్కడ ఏమున్నదో అది మరియు ఏది అక్కడ ఉంటే అదే ప్రాతిపదికన విక్రయించబడును. (2) అధీకృత అధికారి ఉత్తమ సమాచారం మేరకు ఇందులో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు తెలుపబడినవి కాని ఈ ప్రకటనలో ఏదైనా లోపం, తప్పు, లేదా మరచిపోయిన వాటికి అధీకృత అధికారి జవాబుదారీ కాదు. (3) అమ్మకం వెబ్‌సైట్ https://www.baanknet.comపై అందించిన ఇ-ప్లాట్‌ఫామ్ ద్వారా **24.07.2026**న ఉ.11.00 నుండి సా.4 గం. వరకు నిర్వహించబడును. (4) అమ్మకం సవివర నియమనిబంధనల కొరకు https://www.baanknet.com & www.pnbindia.in చూడగలరు.

SARFAESI చట్టం 2002లోని రూల్ 8(6) & రూల్ 9(1) క్రింద చట్టబద్ధ అమ్మకం ప్రకటన

తేది: 06.07.2026 ప్రదేశం: హైదరాబాద్ — సం/- చీఫ్ మేనేజర్ / అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటార్

ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు.. అధికారుల పరిశీలన

- **హైడ్రా, జీహెచ్ఎంసీ కమిషనర్లతోపాటు కలెక్టర్ సంయుక్త విచారణ**

హైదరాబాద్ సిటీ, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : హుస్సేన్‌సాగర్ ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు జరుగుతున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై ప్రభుత్వం విభాగాలు స్పందించాయి. సోమవారం హైడ్రా, జీహెచ్ఎంసీ కమిషనర్లు ఏవీ రంగనాథ్, ఆర్‌వీ కర్ణన్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల భవన నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఇరిగేషన్ శాఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారుల బృందం క్షేత్రస్థాయిలో విచారించింది. ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్ చేపట్టిన భవన నిర్మాణానికి తమ నుంచి ఎలాంటి అనుమతులు లేవని ఇరిగేషన్ శాఖ ఈ సందర్భంగా తెలిపింది. ఈ అంశంపై పూర్తిస్థాయి విచారణ అనంతరం సంబంధిత రికార్డులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు అధికారుల బృందం వెల్లడించింది.

హుస్సేన్‌సాగర్ ఎఫ్‌టీఎల్ పరిధి మ్యాప్‌ను పరిశీలిస్తున్న అధికారులు

టీజీఎస్పీడీసీఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ కృష్ణారెడ్డికి హెచ్ఆర్‌డీ బాధ్యతలు

హైదరాబాద్ సిటీ, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) ఫైనాన్స్ డైరెక్టర్ పి.కృష్ణారెడ్డికి హెచ్ఆర్‌డీ, ఐఆర్‌అండ్ లీగల్, మెడికల్ అసెస్‌మెంట్స్ బాధ్యతలు అప్పగిస్తూ టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి పాటిల్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. హెచ్ఆర్‌డీ డైరెక్టర్‌ను మార్చాలని కొంతకాలంగా పలు అసోషియేషన్, యూనియన్ల నేతలు డిమాండ్ చేయడంతోపాటు డైరెక్టర్ పనితీరుపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే దక్షిణ డిస్కంలో కొంతమంది డైరెక్టర్ల పనితీరు కారణంగా సీఎండీ ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయనే ప్రచారం విద్యుత్ ఇంజనీరింగ్ వర్గాల్లో జరుగుతోంది.

నేడు శిల్ప కళా వేదికలో విద్యార్థులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఫుట్‌బాల్ మ్యాచ్ వీక్షణ

హైదరాబాద్ సిటీ, జూలై 6 (ఆంధ్రజ్యోతి): ఫిఫా వరల్డ్ కప్-2026 ఫుట్‌బాల్ మ్యాచ్‌ను ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి సీఎం ఎ.రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా వీక్షించనున్నారు. మంగళవారం రాత్రి 9 నుంచి 10.30 గంటల వరకు యూఎస్ జిల్లెట్ స్టేడియంలో అర్జెంటీనా, ఈజిప్టు జట్ల మధ్య జరిగే మ్యాచ్‌ను శిల్పకళా వేదికలో స్క్రీన్‌పై వీక్షించేందుకు 2వేల మంది విద్యార్థులు హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో శిల్పకళా వేదికలో చేపట్టిన ఏర్పాట్లను సోమవారం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం.రమేష్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ జి.సృజన ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ దిలీప్‌కుమార్

తెలంగాణ అమరుల విగ్రహాలను ట్యాంక్‌బండ్‌పై పెట్టాలి

- **మాజీ ఎమ్మెల్సీ దిలీప్‌కుమార్**

హైటెక్‌సిటీ, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ సాధన పోరాట అమరుల విగ్రహాలు పెట్టకుండా ఆంధ్ర ప్రాంత నాయకుల విగ్రహాలు నగరంలో ఏర్పాటు చేయడం ఏమిటని మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్రీయ లోక్‌దళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి దిలీప్‌కుమార్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ కేశవరావ్ జాదవ్, సుష్మాస్వరాజ్, కొండా లక్ష్మణ్ బాపూజీ, చౌదరి అజిత్ సింగ్ వంటి వారి విగ్రహాలు ట్యాంక్‌బండ్‌పై పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు సపోర్టు చేసి పదవిని కోల్పోయిన అజిత్‌సింగ్ పేరును గోల్కొండ-అంబర్‌పేట్ ఫ్లై ఓవర్‌కు పెట్టాలని ముఖ్యమంత్రిని కోరారు. తమ పార్టీ ఆధ్వర్యంలో నిరుద్యోగుల కోసం సెప్టెంబరు 26న ఖమ్మంలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని, యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో పార్టీ అధికార ప్రతినిధి బీరప్ప, నాయకులు లింగాల సుధాకర్‌రెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి, నతీష్, దివాకర్‌గౌడ్, కోశాధికారి గిరి, సెక్రటరీ విశాల్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఇనాక్ రచనల్లో పరిశోధనాత్మక సమాచారం

చిక్కడపల్లి, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : ఇనాక్ రచనల్లో పరిశోధనకు తగినంత సమాచారం లభిస్తుందని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ పీవీ శ్రీనివాస్ అన్నారు. త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జరుగుతున్న ప్రముఖ సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహితీ సప్తాహంలో భాగంగా సోమవారం వేమూరి కమలాకర్ సుజాత రచించిన సాహిత్యం నూతన దర్శనం గ్రంథాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాహితీవేత్త కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇనాక్ సాహిత్యంపై సుజాత కొత్త అంశాలు సృజించారన్నారు. గానసభ అధ్యక్షుడు కళాజనార్దన మూర్తి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ టి. గౌరీశంకర్ పాల్గొన్నారు. కార్యక్రమానికి తొలుత రత్నమాల బృందం సంగీత గానగోష్ఠి జరిగింది.



సాహిత్యం నూతన దర్శనం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పీవీ శ్రీనివాస్

హైడ్రా ప్రజావాణికి 49 ఫిర్యాదులు

హైదరాబాద్ సిటీ, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కబ్జాదారులు మాయం చేస్తున్నారంటూ పలు ప్రాంతాల ప్రజలు సోమవారం హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సోమవారం హైడ్రా ప్రజావాణికి మొత్తం 49 ఫిర్యాదులు అందగా వాటిని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య పరిశీలించారు.

ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రియాంక ఆల

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఎంఎంసీ కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

సీఎంసీ ప్రజావాణిలో 52

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 52 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని కమిషనర్ జి.సృజన స్వయంగా పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఎంఎంసీల